ANDHRA JYOTI, Vijayawada. Regd. No. H 543

ఉదయం 122273

Telephone 4343

మీ కుటుంబంలో అందరికీ కావలసిన అన్నిరకముల వస్త్రాలకు
మెహర్ క్లాత్‌షాప్
పటేల్ రోడ్ విజయవాడ 2
ఫోన్ : 4134 మరియు 5948

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

ఆదర్శ అభ్యర్థి

ఆగ్రా, ఫిబ్రవరి 14 — ఆగ్రానగరనియోజక వర్గంనుంచి లోక సభకు ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తున్న శ్రీ రామచంద్ర బరోలియాకు రోజుకు అవుతున్న ఎన్నికల ప్రచారం ఖర్చు అయిదు పైసలు మాత్రమే. ఆయన ఉదయాన్నే లేచి సైకిలుపై ఎన్నికల ప్రచారానికి బయలుదేరుతాడు. ఆయన ఎన్నికల గుర్తు కూడా సైకిలే. ఉదయానే ఆయన తన సైకిలు చక్రాలకు గాలి కొట్టిస్తాడు. అందుకు అయిదు పైసలు చెల్లిస్తాడు. అదే ఆయన ఎన్నికల ప్రచారం ఖర్చు. కిందటి ఎన్నికలలో ఈయనకు 10,332 వోట్లు వచ్చాయి. ఈయనతో పోటీ చేసిన కాంగ్రెసు అభ్యర్థికి లక్ష 23 వేల వోట్లు వచ్చాయి. (నా ఫీచర్)

సంపుటి 7 :: సంచిక 224 | విజయవాడ, ఫిబ్రవరి 15, 1967 బుధవారం | 6 పేజీలు :: 12 పైసలు

రాష్ట్రంలో జనరల్ ఎన్నికలు: నేడే తొలిఘట్టం

18 లోకసభ, 110 అసెంబ్లీ నియోజకవర్గాలలో పోలింగ్

హిందూపురంనుంచి సంజీవరెడ్డి, కర్నూలునుంచి సంజీవయ్య

శాసన సభకు ఉయ్యూరు నుంచి కాకాని, వాయల్పాడు నుంచి తిమ్మారెడ్డి, డోర్నకల్‌నుంచి రామచంద్రారెడ్డి, చార్మినార్ నుంచి మీర్ అహ్మద్‌అలీఖాన్, ఎల్లారెడ్డి నుంచి సదాలక్ష్మి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఫిబ్రవరి 14

రాష్ట్రంలోని 287 అసెంబ్లీ నియోజక వర్గాలలో 110 అసెంబ్లీ నియోజక వర్గాలకు, వాటికి సంబంధించిన 18 పార్లమెంటరీ స్థానాలకు రేపు పోలింగ్ జరుగుతుంది.

రేపు పోలింగ్ జరిగే 18 పార్లమెంటరీ స్థానాలకు 76 మంది అభ్యర్థులు పోటీచేస్తున్నారు. వారిలో కేంద్రమంతులు శ్రీ సంజీవయ్య, శ్రీ సంజీవరెడ్డి, శ్రీ బి ఎస్ మూర్తి, తెలుగు సినీనటుడు శ్రీ జగ్గయ్య ప్రభృతులున్నారు.

రాష్ట్రంలోని 20 జిల్లాలలో ఒక్క అదిలాబాదు జిల్లా తప్ప, తక్కిన 19 జిల్లాలలో రేపు పోలింగ్ జరుగుతున్నది.

శ్రీ సంజీవరెడ్డి, శ్రీ సంజీవయ్యలు లోగడ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రులుగాను, తరువాత కాంగ్రెసు అధ్యక్షులుగాను పని చేశారు. వారిద్దరిప్పుడు రాజ్యసభ సభ్యులు.

శ్రీ నీలం సంజీవరెడ్డి హిందూపురం నియోజకవర్గం నుంచి లోకసభకు పోటీచేస్తున్నారు. ఆయన ప్రత్యర్థులుగా స్వతంత్ర పార్టీ అభ్యర్థి శ్రీ కె.వి. శ్రీనివాసరెడ్డి, మరి ఇద్దరు ఇండిపెండెంట్లు పోటీచేస్తున్నారు.

శ్రీ దామోదరం సంజీవయ్య కర్నూలు లోకసభస్థానానికి పోటీచేస్తున్నారు. ఆయనకు స్వతంత్ర పార్టీ అభ్యర్థి శ్రీ గాది లింగన్న గౌడ్, మరిద్దరు ఇండిపెండెంట్లు నుంచి తీవ్రంగా పోటీ వున్నది. ఇండిపెండెంటు అభ్యర్థులలో ఒకరు రాష్ట్ర ముస్లిమ్ లీగ్ ఉపాధ్యక్షుడు శ్రీ అబ్దుల్ హమీద్.

కేంద్ర సాంఘిక సంక్షేమశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ బి.ఎస్ మూర్తి అమలాపురం (షెడ్యూల్డు కులాలు) నియోజక వర్గం నుంచి లోకసభకు పోటీ చేస్తున్నారు. నలుగురు అభ్యర్థులు ఆయనకు ప్రత్యర్థులుగా పోటీ చేస్తున్నారు, వారిలో రాష్ట్ర రిపబ్లికన్ పార్టీ అధ్యక్షుడు శ్రీ బి.వి. రమణయ్య. ఒక అతివాద కమ్యూనిస్టు, ఒక మితవాద కమ్యూనిస్టు వున్నారు.

తెలుగు సినీనటుడు శ్రీ కొంగర జగ్గయ్య ఒంగోలు నియోజక వర్గంనుంచి కాంగ్రెసు టిక్కెట్టుపై పోటీ చేస్తున్నారు. అతివాద కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ ఎమ్. నారాయణ స్వామి, ఒక మితవాద కమ్యూనిస్టు, మరొక ఇండిపెండెంటు అభ్యర్థికూడా ఒంగోలు పార్లమెంటు స్థానానికి పోటీ చేస్తున్నారు.

రేపు పోలింగ్ జరుగనున్న 18 పార్లమెంటు స్థానాలకు పోటీ చేస్తున్న 76 మంది అభ్యర్థులలో కాంగ్రెసు అభ్యర్థులు 18, కమ్యూనిస్టు (మితవాదులు) 9, కమ్యూనిస్టు (అతివాద) 7, స్వతంత్ర 7, జనసంఘం 3, రిపబ్లికన్ పార్టీ 2, ఎస్. ఎస్. పి. 2, 28 మంది ఇండిపెండెంట్లు వున్నారు.

ఇద్దరు ముస్లింలీగ్ అభ్యర్థులు, మరొకరు ముస్లిమ్ ఇత్తేహాదుల్ ముస్లిమీన్ అభ్యర్థులు కూడా వీరిలో వున్నారు.

రేపు పోలింగ్ జరుగనున్న పార్లమెంటు స్థానాలకు పోటీ చేస్తున్న 76 మందిలో 12 మంది ప్రస్తుతం సభ్యులుగా వున్నారు. పోటీ చేస్తున్న ఇతర అభ్యర్థులలో కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ చీఫ్‌విప్ శ్రీ కె. బి. ముత్యాలరావు, రిపైర్డు చీఫ్ ఇంజనీర్ శ్రీ హెచ్. ఆర్. కామోజీరావు (గుడివాడ పార్లమెంటు స్వతంత్ర పార్టీ అభ్యర్థి) మున్నగు ప్రముఖులు కూడా వున్నారు.

అసెంబ్లీ స్థానాలు

మొదట రోజు పోలింగ్ 110 అసెంబ్లీ

(మిగతా 2 వ పేజీలో)



దేనిలో మీ వోటు ?

"ఈ ఎన్నికలు దేశప్రజలకు మరొక అగ్ని పరీక్ష"

అరాజక ప్రమాదాన్ని నిరోధించడానికై కాంగ్రెసునే గెలిపించాలని కామరాజ్ విజ్ఞప్తి

మద్రాసు ఫిబ్రవరి 14 —

కాంగ్రెసు సాధించిన విజయాలను, దానివల్ల జరిగిన పొరపాట్లను కూడా పూర్తిగా పరిగణనలోకి తీసుకుని దాని పాత్రను నిర్ణయించాలని జనరల్ ఎన్నికల సందర్భంగా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్ నేడు భారత ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఈ ఎన్నికలు ప్రజల కొక అగ్నిపరీక్ష అని ఆయన అన్నారు.

దేశం నేడు అత్యంత క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటున్నదని ఈ దశలో అన్నివర్గాల ప్రజల అభిమతాలకు అనుగుణంగా వ్యవహరించి పటిష్ఠమైన, కార్యతాయుతమైన ప్రభుత్వాలను ఏర్పరచే స్థోమతు ఒక్క కాంగ్రెసుకు మాత్రమే ఉన్నదని ఆయన అన్నారు.

ఎన్నికల తర్వాత సుస్థిరమైన మంత్రి వర్గాలు ఏర్పాడడాన్ని గురించి ఆందోళన అవసరం లేదని ఓటర్లకు చెప్పేవారు ఇష్టం వుందో లేకనో దేశాన్ని గందరగోళంలోకి దింపడానికి సిద్ధపడ్డారని ఆయన అన్నారు.

కాంగ్రెసు అధ్యక్షుని ప్రకటన పూర్తి పాఠం ఇది:

"ఇటీవలి ప్రమాదం తర్వాత నా ఆరోగ్య పరిస్థితి వల్ల ఆందోళన చెందుతూ మొత్తం దేశం నుంచి అసంఖ్యాకంగా నాకు వస్తున్న సానుభూతి సందేశాలు నన్ను సంతోషంలో ముంచెత్తాయి.

"వారి శుభాకాంక్షలకు నా కృతజ్ఞత తెలుపుతూ త్వరలోనే నేను తిరిగి నా దేశ సేవా కార్యక్రమాన్ని ప్రారంభించగలనని తెలుపుకొంటున్నాను.

"సాంఘిక న్యాయం సిద్ధించి నప్పటి నుంచీ నేను అనేక అగ్ని పరీక్షలను, క్లిష్ట పరిస్థితులను తట్టుకొని నిలబడింది.

"రేపటి నుంచి పోలింగ్ ప్రారంభం కానున్న సార్వత్రిక జనరల్ ఎన్నికలు ప్రజలకు మరొక అగ్ని పరీక్ష.

"ప్రజాస్వామ్యం పట్ల ప్రజల విశ్వాసానికి, సర్వతోముఖాభివృద్ధి సాధన కోసం శ్రమలు చేయడానికై వారి సంసిద్ధతకు ఇది పరీక్ష.

"కాంగ్రెసు తిరిగి కేంద్రంలోను, రాష్ట్రాలలోనుకూడా తన విధానాలపట్ల నాయకత్వం పట్ల ప్రజల విశ్వాసాన్ని తెలిపే ఓటుకోరుతున్నది.

"కాంగ్రెసు సాధించిన విజయాలను, దానివల్ల జరిగిన పొరపాట్లను పూర్తిగా పరిగణనలోకి తీసుకునిదానిపాత్రను ప్రజలు నిర్ణయించాలి.

"ఒకదాని తర్వాత మరొక దేశంలో ప్రజాస్వామ్యం అదుపుతుంటున్న ఈస్థితిలో ప్రజాస్వామ్య జ్యోతిని ఇండియాలో కాంగ్రెసు ప్రకాశవంతంగా నిలబెట్టగలుగుతున్నది. ఇది మనవిజయం. కాంగ్రెసును వ్యతిరేకిస్తున్న శక్తుల ప్రవర్తనను ప్రజలు గర్తించుకొనాలి. వారిలో కొందరు ప్రజాస్వామ్యానికి, జాతీయతకు వ్యతిరేకులు. మరి కొందరు అభివృద్ధి నిరోధకులు.

"వారిలో ప్రతి ఒకరికి ఏదో ఒక రంకుచిత ప్రయోజనం వున్నది.

"నేడు దేశాన్ని ఎదుర్కొంటున్న క్లిష్ట పరిస్థితిలో ప్రజల అభిమతానికి అనుగుణంగా వ్యవహరించి పటిష్ఠమైన, కార్యతాయుతమైన ప్రభుత్వాలను ఏర్పరచగలస్థోమతు ఒక్క కాంగ్రెసుకు మాత్రమే వున్నది.

ఎన్నికల అనంతరం సుస్థిరమైన మంత్రి వర్గాలు ఏర్పడడాన్ని గురించి ఆందోళన అవసరంలేదని ప్రజలకు చెప్పేవారు ఇష్టం వుందో, లేకనో దేశాన్ని గందరగోళంలో ముంచడానికి సిద్ధపడ్డవారే.

"అలాంటివారు తమపాక్షిక ప్రయోజనాల కోసం పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని మంటగలపబలచారన్నమాట.

"కాంగ్రెసులోని బలహీనతలను గురించి గాని, గత 19 సంవత్సరాలలో అది సాధించిన పొరపాట్లను గురించి గాని, నాకు తెలియక పోలేదు.

అయితే పార్లమెంటరీ ప్రజాస్వామ్య పరిరక్షణ, దేశసమైక్యం ఎటిపక్క వివరాల దృష్ట్యా చూస్తే ఈ పొరపాట్లు చాలా స్వల్పమైనవి.

"నా ఎన్నికల పర్యటనలో మొత్తం దేశంలో కాంగ్రెసు పట ప్రజల అభిమానం ఎంత ప్రగాఢంగా వున్నదో తెలుసుకొనగలిగాను.

"మరొకసారి ఎన్నికలలోనూ కాంగ్రెస్ పట్ల తమ అభిమానాన్ని వ్యక్తం చేయాలని నేను విజ్ఞప్తి చేస్తున్నాను

శ్రీ రఘురామయ్య గెలుపు తథ్యం

("ఆంధ్రజ్యోతి" లేఖరి)

మంగళగిరి, ఫిబ్రవరి 14 — గుంటూరు పార్లమెంటు నియోజకవర్గంలో అయిదు లక్షల 61 వేల మంది ఓటర్లు వున్నారు. ఈ నియోజకవర్గంలో గుంటూరు 1 (88,260 ఓట్లు), గుంటూరు 2 (77 వేలు), తాడికొండ (సుమారు 78 వేలు), మంగళగిరి (75 వేలు), తెనాలి (74 వేలు), పెదకూరపాడు (81 వేలు), సత్తెనపల్లి (సుమారు 78 వేలు) అసెంబ్లీ స్థానాలు వున్నాయి.

నియోజకవర్గంలో కాంగ్రెసు తరపున కేంద్ర మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య, ఇండిపెండెంటు శ్రీ నడింపల్లి వెంకట లక్ష్మీ నరసింహారావు, శ్రీ బి. గోవిందరావు, శ్రీ చుండూరు వెంకట సత్యనారాయణ పోటీచేస్తున్నారు.

శ్రీ నడింపల్లిని జనసంఘం, కాంగ్రెసు వారిలో కొందరు, ఎస్ ఎస్. పి. వారు, శ్రీ బి గోవిందరావును స్వతంత్రపార్టీ, అతివాద కమ్యూనిస్టులు, కొన్ని పొగాకు కంపెనీలవారు, శ్రీ సి హెచ్. వి. సత్యనారాయణను కొన్ని వర్తక సంఘాలవారు బలపరుస్తున్నారు.

అన్ని నియోజకవర్గాల పరిస్థితులను పరిశీలించగా ఏదవ శ్రీ కొత్త రఘురామయ్య గెలుపు తథ్యమని ప్రజలు చెబుతున్నారు.

ఎన్నికలలో పోటీచేస్తున్న కేంద్రం, రాష్ట్రాల మంత్రులు

298 మందిలో 13 మంది రంగంనుంచి నిష్క్రమణ: ప్రాంతాలవారీ వివరాలు

బొంబాయి ఫిబ్రవరి 14 —

కేంద్రంలోను, 15 రాష్ట్రాలలోను వున్న మంత్రివర్గాల సభ్యులు మొత్తం 298 మందిలోను ఈ ఏడాది శాసన సభ కార్యకలాపాలనుంచి విరమించుకుంటున్న వారు 13 మంది వున్నారు.

ఇలా విరమించుకొంటున్న వారిలో ప్రస్తుత కేంద్ర మంత్రి వర్గంలో వున్న వారొక్కరూ లేరు.

మరొక 14 మంది మంత్రులు ఈ ఎన్నికలలో వాల్గొనలేదు. కాని వీరు రాజ్యసభసభ్యులో, రాష్ట్రాల శాసన సభలలో ఎగువసభల సభ్యులో అయివుండడం వల్ల వీరికి వెంటనే రిపైర్మెంట్ ప్రమాదం లేదు.

కేంద్రంలోని ఒక స్టేట్ మంత్రి, ఒక డిప్యూటీ మంత్రి ఒక రాష్ట్రంలోని ఒక డిప్యూటీ మంత్రి లోకసభకు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

రాష్ట్రాల మంత్రులు ఓరువురు తమతమ రాష్ట్రాల శాసన సభలకు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

మిగతా 266 మంది మంత్రులు (వీరిలో స్టేట్ మంత్రులు, డిప్యూటీ మంత్రులు వున్నారు) లోకసభకో, రాష్ట్రాల శాసన సభలలో పోటీ చేస్తూ రంగంలో వున్నారు.

కేంద్రంలోని అంతమంది మంత్రులు: 12 మంది క్యాబినెట్ మంత్రులు, 13మంది స్టేట్ మంత్రులు, 14 మంది డిప్యూటీ మంత్రులు (వీరు లోకసభ సభ్యులు) ఎన్నికలలో తిరిగి పోటీచేస్తున్నారు.

కేంద్రమంత్రులు కాక, రాష్ట్రాలమంత్రులలో తొమ్మిది మంది లోకసభ స్థానాలకు పోటీ చేస్తున్నారు. ఇలా పోటీ చేస్తున్న వారిలో ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీమతి సుచేతా కృపలాని కూడా వున్నారు.

మిగతా 14 మంది రాష్ట్ర ముఖ్యమంత్రులలోను మైసూరు ముఖ్యమంత్రి శ్రీ ఎస్. నిజలింగప్ప మైసూరు రాష్ట్ర అసెంబ్లీకి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మిగతా వారు తమతమ రాష్ట్రాలలో అసెంబ్లీలకు తిరిగి పోటీచేస్తున్నారు.

అసెంబ్లీలకు పోటీ చేస్తున్నవారు మరో 125 మంది క్యాబినెట్ మంత్రులు వారుకాక 28 మంది స్టేట్ మంత్రులు 40 మంది డిప్యూటీ మంత్రులు పోటీ చేస్తున్నారు.

ప్రస్తుతం శాసనమండలి సభ్యులు కాస్తూ బదుగురు క్యాబినెట్ మంత్రులు, ఇద్దరు డిప్యూటీ మంత్రులు ఎగువసభల సభ్యులుగానే వుంటున్నారు

కాశ్మీర్‌లో

జమ్మూ, కాశ్మీర్‌లో ఒక స్టేట్ మంత్రి ఏకగ్రీవంగా లోకసభకు ఎన్నికయ్యారు. మరొకరు లోకసభకు పోటీ చేస్తున్నారు.

(మిగతా 4 వ పేజీలో)

శ్రీ సంజీవయ్య విజయావకాశాలు

పెద్ద మెజారిటీతో ఆయన గెలుపు ఖాయమని అంచనా

కర్నూలు, ఫిబ్రవరి 14-కర్నూలు నియోజకవర్గం నుంచి లోకసభకు పోటీచేస్తున్న కేంద్రమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య పెద్ద మెజారిటీతో గెలుపొందడం ఖాయమని ఇక్కడి అంతా విశ్వసిస్తున్నారు.

ఇటీవల కారు ప్రమాదానికి గురై అస్పత్రిలో చికిత్స పొందుతున్న శ్రీ సంజీవయ్య బాగా కోలుకుంటున్నారు.

ఈ అనారోగ్య కారణంగా ఆయన స్వయంగా ఓటర్లను కలవకోలేకపోయిన నియోజకవర్గంలోని ఓటర్లు శ్రీ సంజీవయ్యకు అఖండ విజయం చేకూర్చాలన్న తమ కృతనిశ్చయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

అధికార కాంగ్రెసు అభ్యర్థులకు వ్యతిరేకంగా పని చేస్తున్నందుకు పార్టీనుంచి 25 మంది సభ్యులను బహిష్కరించినట్టు పంజాబ్ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు జ్ఞానీ జైయల్‌సింగ్ ప్రకటించారు.

రాష్ట్రపతి ఓటుహక్కు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14 — ఈ సారి ఎన్నికలలో రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ తమ ఓటు హక్కును వినియోగించుకోనడంలేదు. తమ స్వంత నియోజక వర్గమైన మద్రాసీ ఎక్కిణ నియోజకవర్గానికి ప్రత్యేక ఓటరుగా రాష్ట్రపతి పోస్టు ద్వారా తమ ఓటును పంపవచ్చును.

గతంలో ఎన్నికలలో కూడా రాష్ట్రపతి తమ ఓటు హక్కును వినియోగించుకోలేదు.

గంగా, యమునా సంగమంలో స్నానాలు

అలహాబాద్, ఫిబ్రవరి 14 — మామూలుగా సంవత్సరంలో బసంత్ పంచమినాడు ఇక్కడి గంగా, యమునా సంగమంలో లక్షమంది పైగా స్నానాలు చేశారు.

లోకంతీరు

"దయచెయ్యండి, దయచెయ్యండి"

"కార్లో తీసుకుపెడుతున్నారు సరే! మళ్ళీ ఇంటికి తీసుకు వస్తారా? మీదారిన మమ్మల్ని పొమ్మంటారా?"

* మనవి *

ఒంగోలు పార్లమెంటరీ నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నేనీ ఎన్నికలలో పోటీ చేస్తున్న సంగతి తామందరకూ విదితమే :

ఈరోజే పోలింగు

ఒంగోలు, సంతనూతలపాడు, అద్దంకి, పరుచూరు చీరాల, బాపట్ల, పొన్నూరు శాసనసభా నియోజక వర్గాలలోని (స్త్రీలు, పురుషులు) వోటరు మహాశయులందరూ మమవోట్లు నాకూ, ఆయా అసెంబ్లీ నియోజక వర్గాలలోని కాంగ్రెస్ అభ్యర్థులకూ అధిక సంఖ్యలో ఇచి, మాకు విజయం చేకూర్చి, తమకు సేవ చేసే అవకాశం కలిగించాలని ప్రార్థిస్తున్నాను,

కొంగర జగ్గయ్య

1967 ఫిబ్రవరి 15 బుధవారం
శ్రీ పరాభవనామ సంవత్సర
మాఘ శుద్ధ షష్ఠి
షష్ఠి : రా॥ 2-05 అశ్విని : రా॥ 10-38
వర్జ్యం : రా॥ 6-16 నుంచి 8-01 వరకు

• • •

1967 ఫిబ్రవరి 16 గురువారం
శ్రీ పరాభవనామ సంవత్సర
మాఘ శుద్ధ సప్తమి
సప్తమి తె॥ 3-39 భరణి : రా॥ 12-44
వర్జ్యం : ఉ॥ 9-04 నుంచి 10-43 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసో మా జ్యోతిర్గమయ"

ఓటర్ల ముందున్న కొన్ని ముఖ్య ప్రశ్నలు

ఎప్పుడెప్పుడని ఎదురు చూస్తున్న నాల్గవ జనరల్ ఎన్నికలు రానే వచ్చాయి. అంచెల వారీగా జరుగనున్న ఎన్నికలలో మొదటి ఘట్టం ఈనాడే. ఆంధ్రప్రదేశ్‌లో 18 పార్లమెంటరీ స్థానాలకు, 110 అసెంబ్లీ స్థానాలకు ఈనాడే పోలింగ్.

అయిదారు నెలలుగా దేశం జనరల్ ఎన్నికల సంరంభంలో ఉద్రిక్తమై వుంది వేర్వేరు రాజకీయ పక్షాలు తమతమ ప్రణాళికలను, అధికారానికి రావడానికి తమకుగల అర్హతలను ప్రజలకు నివేదించాయి వీటికి తోడు వందలాది ఇండిపెండెంట్లు ప్రజలను వోట్లకోసం అభ్యర్థించారు. ప్రచారం ఉధృతంగా జరిగింది. పెక్కు సందర్భాలలో ఉద్రేకపూరితంగా జరిగింది మన ప్రజాస్వామ్యంపట్ల మనకే సందేహం కలిగే విధంగా కొన్నిచోట్ల అవాంఛనీయమైన సంఘటనలు జరిగాయి

ఇన్ని పార్టీల మధ్య, ఇందరు ఇండిపెండెంట్ అభ్యర్థుల మధ్య, ఇంత గందరగోళంలో వోటర్లు విభ్రాంతులకాక తప్పదు. ఎవరికి వోటువేయడం, ఎవరిని గెలిపించడం అన్న ప్రశ్నకు వెంటనే సమాధానం చెప్పకోలేక పోవడం తప్పదు అయినా, ఈ విభ్రాంతి నుంచి తేరుకుని ఈనాడు వోటర్లు ఒక నిర్ణయానికి వచ్చకూడా తప్పదు. వారు స్తిమిత మనస్కులై, విజ్ఞతా పూర్వకమైన ఒక నిర్ణయానికి రావడంమీదనే మనరాష్ట్రం భవిష్యత్తు, మనదేశం భవితవ్యం ఆధారపడి వుంది.

ఈ సందర్భంలో వోటర్లు తమకు తాము కొన్ని ప్రశ్నలు వేసుకోవడం మంచిదేమో

దేశంలో సుస్థిర ప్రభుత్వాలను ఏర్పరచగలది తమ పార్టీమాత్రమేనని, సుస్థిరత్వాన్ని కోరితే తమకే వోటు చేయండని కాంగ్రెసు నాయకులు చెబుతున్నారు ఇది కేవలం ఎన్నికలలో విజయంకోసం చేసే నినాదం మాత్రమేనా? లేక దీనిలో ఏ కొంతైనా నిజం వున్నదా?

కాంగ్రెసులో కొన్ని లోపాలున్నవని చెప్పడానికి పెద్దగా రాజకీయ పరిజ్ఞానం అక్కరలేదు; ఆర్థిక పాండిత్యం సయితం అవసరం లేదు అది ప్రత్యక్షంగా కనబడుతున్న సత్యం ఇరువదేళ్ళుగా కాంగ్రెసు దేశాన్ని పరిపాలించింది. పరిపాలించే హక్కు దానికే లభించింది ఆరు నెలలు ఒక వ్యక్తితో స్నేహంచేస్తే ఏవో కొన్ని లోపాలు బయటపడక మానవు కాగా, విభిన్న మనస్తత్వాల వ్యక్తులతో కూడిన కాంగ్రెసు పరిపాలన ఇరువదేళ్ళుగా మనకు సుపరిచితమైనప్పుడు దానిలోని లోపాలు కొన్ని బహిర్గతం కాకుండా వుంటాయా? ఏ ఇతర రాజకీయపక్షం అధికారంలోవున్నా అంతే జరిగేది కాదా?

కాంగ్రెసువాదులను నైతికంగా సమర్థించడానికి మేము ప్రయత్నం చేయడంలేదు మన సమాజంలో కావస్తున్న కొన్ని దౌర్బల్యాలే అధికారంలో వున్నందున కాంగ్రెసు పార్టీ వ్యక్తులలో ప్రస్ఫుటంగా మన ఎదుట కనబడుతూ వుండవచ్చు. అందువల్ల నైతికంగా కాంగ్రెసును సమర్థించడానికి ఎవ్వరు ప్రయత్నం చేయనక్కరలేదు కాని అది ఒక్కటే నేటి ఎన్నికలలో ప్రధాన సమస్య కానవసరం లేదనే మేము మనం చేయగోరుతున్నాము

ప్రస్తుత దేశం ఒక సంక్షోభంలో వుంది ఎంతో దూర దృష్టితో భవిష్యత్తుకు ప్రాతిపదికగా మనం ప్రారంభించిన ఆర్థిక, సాంఘిక పునర్నిర్మాణ కార్యక్రమం అసంపూర్తిగా మిగిలి వుంది. ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా ఆ నిర్మాణ కార్యక్రమాన్ని కొంత నెమ్మదిగానో, మరింత వేగంగానో పూర్తిచేయవలసి వుంటుంది. ఇక్కడ ఆలోచించవలసింది ఒక్కటే కొన్ని మితవాద పక్షాలున్నాయి; మరికొన్ని అతివాదపక్షాలు. ప్రతి పార్టీ ప్రజలకు అరచేతిలో వైకుంఠాన్ని చూపుతూనే వున్నది పార్టీల సిద్ధాంత ప్రణాళికలలోకి వెడితే అంతా గందరగోళమే. కనుక, వాటిని వదిలిపెట్టి ఆలోచించవలసింది ఒక్కటే: మనం ప్రారంభించిన ప్రగతి కృషిని కొనసాగించడానికి ఈనాడు ప్రధానంగా కావలసింది సుస్థిర ప్రభుత్వం దీనిలో ఎట్టి సందేహానికి తావులేదు అయితే, సుస్థిర ప్రభుత్వ స్థాపనకు ఏపార్టీ తగింది? ఏది అందుకు సిద్ధంగావుంది? ఇదే నేడు వోటర్లు నిర్ణయించుకోవలసిన సమస్య.

తామర తంపరగా బయలుదేరిన ప్రతిపక్షాలు తమంతట తాము సుస్థిర ప్రభుత్వాలను ఏర్పరచగల స్తోమత తమకు లేదని స్వయంగానే చెబుతున్నాయి అందువల్లనే సుస్థిర ప్రభుత్వాల సంగతిని అవి ఎత్తడంలేదు. కాంగ్రెసు ప్రభుత్వాలకు ప్రత్యామ్నాయాన్ని మాత్రమే అవి దేశానికి వాగ్దానం చేస్తున్నాయి మిశ్రమ మంత్రివర్గాలతోనే పరిపాలన జరుపుకోవచ్చునని భరోసా ఇస్తున్నాయి.

నిన్నటి మా సంపాదకీయంలో పేర్కొన్నట్టు మిశ్రమ మంత్రివర్గాలు నిజమైన ప్రతాన్యాయం ఎన్నటికి కాలేవు ముఖ్యంగా మనదేశంలోని పార్టీలనే తీసుకోండి. లోహియా పార్టీ కమ్యూనిస్టులతో, కమ్యూనిస్టులు స్వతంత్ర పార్టీతో, స్వతంత్ర పార్టీ జనసంఘంతో, డి ఎం కె స్వతంత్రపార్టీతో కలగాపులగంగా, రకరకాలుగా ఎన్నికల పొత్తు కుదుర్చుకున్నాయి కేవలం కాంగ్రెసును గద్దె దింపడం కోసమే ఈ పని చేశాయి వాటిలో వేటి సిద్ధాంతాలు వాటివి; వేటి ప్రణాళికలు వాటివి ఒకటి భూసంస్కరణలు పనికిరా వంటుంది. మరొకటి కావాలంటుంది ఒకటి బ్యాంకులతో సహా మొత్తం ఆర్థిక వ్యవస్థను జాతీయం చేయాలంటుంది. మరొకటి ఆర్థిక వ్యవస్థలో ప్రభుత్వ జోక్యం కూడదంటుంది. ఒకటి సనాతన ధర్మాన్ని పునరుద్ధరించాలంటుంది మరొకటి పురాతన భావాలను నిర్మూలించాలంటుంది ఒకటి ప్రజాస్వామ్యాన్ని కోరితే, మరొకటి నియంతృత్వాన్ని కోరతుంది.

ఈ పార్టీలన్నీ కలిసి కాంగ్రెసును గద్దె నుంచి దించిన తర్వాత ఏర్పరచే మిశ్రమ మంత్రివర్గం ఏవిధంగా వుంటుంది? అది బ్యాంకులను జాతీయం చేస్తుందా? చేయదా? భూసంస్కరణలను అమలు చేస్తుందా? చేయదా? సనాతన ధర్మాన్ని సంరక్షిస్తుందా? నిర్మూలిస్తుందా? ఈ విభేదాలతో అది ఎన్నాళ్ళు పనిచేస్తుంది? రెండవ ప్రపంచయుద్ధం తర్వాత, ఫ్రాన్సులో డజన్ల కొద్ది బయలుదేరిన చిల్లర మల్లర పార్టీలలో దేనికీ ప్రభుత్వాన్ని ఏర్పరచే బలం లేక మిశ్రమ మంత్రివర్గాలు పరిపాటిగా తయారైనాయి. ఏ మంత్రివర్గం పట్టుమని పదినాళ్ళు నిలబడలేక పోయింది రాజకీయంగా, ఆర్థికంగా దేశం అరాజకంపాలైంది అదేమ జకాన్ని మనం కోరి కోరి తెచ్చుకోబోతున్నామా?

ఇంతేకాదు. సాటి ఆసియా. ఆఫ్రికా దేశాలను పరికించినట్టయితే, అవి కొత్తగా స్వాతంత్ర్యం పొందిన తర్వాత, కొంచెం ముందు వెనుకలుగా బయంతృతం ప్రభుత్వాల కెందుకు లోబడి పోవలసి వచ్చింది? సుస్థిర ప్రభుత్వాలను ఏర్పరచలేని రాజకీయ పక్షాల అసమర్థతవల్లనే కాదా? ఇదే విధంగా మనం సయితం పజాస్వామ్యానికి తిలోదకా లివ్వబోతున్నామా ?

మేము మొదట మనవి చేసినట్టు వోటర్లు ఇవి ఎవరికివారు వేసుకుని, సమాధానం చెప్పుకోవలసిన ముఖ్య ప్రశ్నలు సుస్థిర ప్రభుత్వాలను తాము ఏర్పరచలేమని మాత్రమే కాదు: వాటి అవసరం లేదని కూడా ప్రతిపక్షాలు చెబుతున్నాయి. దేశం ఏమైపోయినాసరే, కాంగ్రెసును ఓడించడం ముఖ్యమని చెబుతున్నాయి. కాంగ్రెసు స్థానంలో ఆవి అరాజకాన్ని, నేటి సంక్షోభం కంటె తీవ్రమైందాన్ని ప్రతిపాదిస్తున్నాయి. తమ ఎన్నికల ప్రచారంలో తమ ప్రణాళికలను సయితం హెచ్చుగా ప్రస్తావించకుండా, కాంగ్రెసు పట్ల విద్వేషాన్నే ఒక ప్రణాళికగా అవి ప్రజలముందు వుంచుతున్నాయి ముందుగా కాంగ్రెస్‌ను ఓడించితే, ఆ తర్వాత సంగతి ఆ తర్వాత చూసుకోవచ్చునని చెబుతున్నాయి నేటి విషమ పరిస్థితిలో ఈ విద్వేష విధానం ఎంత ప్రమాదభరితమైనదో వేరే చెప్పనక్కరలేదు. అందువల్ల నిర్మాణాత్మకమైన విధంగా వోటు చేయడమా. నిర్మూలనాత్మకంగా వోటు వేయడమా? ఇదే నేడు ఓటర్ల ముందున్న ముఖ్య ప్రశ్న.

కొన్ని కీలకమైన నియోజకవర్గాలు:

అభ్యర్థులు, పోటీల తీరుతెన్నులు

నేడే నాల్గవ జనరల్ ఎన్నికలు ప్రారంభం. ఈ ఎన్నికలలో కొన్ని నియోజక వర్గాలలో చాలా తీవ్రమైన పోటీలు జరుగుతున్నాయి ఈ నియోజక వర్గాలలో అంతటి తీవ్రమైన పోటీలు జరగడానికి కారణం అక్కడ పోటీచేస్తున్న వ్యక్తుల ప్రాధాన్యమే.

ఉదాహరణకు, ఉత్తర (తూర్పు)బొంబాయినియోజక వర్గంలో శ్రీ కృష్ణమీనన్, శ్రీ ఎస్. జి. బార్వేల మధ్య జరుగుతున్న పోటీ యావద్భారత దేశాన్ని ఆకర్షిస్తున్నది.

1957 లో ఈ స్థానంలో పి. ఎస్. పి. అభ్యర్థి శ్రీ పీటర్ ఆల్వాటిస్‌ను ఓడించి శ్రీ కృష్ణమీనన్ గెలుపొందారు. 1962 ఎన్నికలలో ఈ స్థానంలో ఆయన లక్ష 43 వేల ఓట్ల మెజారిటీతో విజయం పొందారు. అప్పుడు మీనన్‌కు 2,98,427 వోట్లు రాగా, ఆచార్య కృపలానీకి 1,53,690 వోట్లు వచ్చాయి. ఆచార్య కృపలానీని ఒక్కకమ్యూనిస్టులు తప్ప అన్ని ప్రతిపక్షాలవారు సమర్థించారు.

కాని, ఈసారి శ్రీ మీనన్ ఇండిపెండెంట్‌గా పోటీచేస్తుండగా, ఆయన ప్రత్యర్థి శ్రీ ఎస్ జి. బార్వే కాంగ్రెసు అభ్యర్థిగా పోటీచేస్తున్నారు. శ్రీ బార్వే మాజీ ఐ.సి.ఎస్. అధికారి, మాజీ మహారాష్ట్ర మంత్రి, ప్లానింగ్ కమిషన్ మాజీ సభ్యుడు.

ఈ నియోజకవర్గాలలోని 6,31,000 వోట్లలోను మహారాష్ట్రులు మూడులక్షల ఇరవైవేలు, ఉత్తర భారతీయులు 60 వేలు, గుజరాతీలు 77 వేలు, సింధీలు 20 వేలు, ముస్లింలు 63 వేలు, దక్షిణాది వారు 74 వేలు, సిక్కులు పదివేలు. క్రిస్టియన్లు 26 వేల మంది వున్నారు.

శ్రీ బార్వే మహారాష్ట్రీయుడు. ఈయనకు మహారాష్ట్రులు, గుజరాతీలు, ఇతర ఉత్తర భారతీయులు ఎక్కువగా వోటుచేస్తారని చెప్పవచ్చు. అయితే, ఇక్కడ ప్రొఫెసర్ అగాస్కర్ అనే జనసంఘం అభ్యర్థి కూడా వున్నాడు. ఈయన కూడా మహారాష్ట్రుడైనందువల్ల మహారాష్ట్రుల వోట్లు కొన్ని ఈయనకు పడవచ్చు. దక్షిణాదివారి వోట్లు, ముస్లిం, క్రిస్టియన్‌ల వోట్లు, కార్మికుల వోట్లు శ్రీ మీనన్‌కు హెచ్చుగా పడతాయి.

పాటిల్-ఫెర్నాండెజ్

అలాగే దక్షిణ బొంబాయి పార్లమెంటరీ నియోజక వర్గంలో రైల్వే మంత్రి శ్రీ పాటిల్‌లో కార్మికుల నాయకుడు. బొంబాయి బంద్ ఉద్యమ నాయకుడు అయిన శ్రీ జార్జి ఫెర్నాండెజ్ పోటీ చేస్తున్నారు. శ్రీ ఫెర్నాండెజ్‌కు పాటిల్ వయస్సులో పగం వుందేమో! ఎస్. ఎస్ పి. కి చెందిన ఆయనను సంపూర్ణ మహారాష్ట్ర సమితివారు బలపరుస్తున్నారు. ఈ నియోజక వర్గంలో పి. ఎస్. పి. అభ్యర్థి శ్రీ కొత్వాల్‌కూడా వున్నాడు. ఈయన శ్రీ ఫెర్నాండెజ్‌కు పడే వోట్లను చీల్చవచ్చు. ఈ నియోజకవర్గంలో 4,56,668 ఓట్లు వున్నాయి వీరిలో లక్షన్నర మంది మహారాష్ట్రులు, లక్ష 20 వేల మంది గుజరాతీలు, లక్షమంది ముస్లిములు, 70 వేల మంది ఇతరులు. గోవధనిషేధోద్యమం పట్ల అనాసక్తి చూపినందున శ్రీ పాటిల్‌కు మతాసక్తిగల హిందువుల ఓట్లు పడవచ్చు. గోవధ విషయంలో ఆయన వైఖరి పరితంగా క్రిస్టియన్ల ఓట్లు కూడా ఆయనకు పడవచ్చు.

ప్రధాని ఇందిరతో నగల వ్యాపారి పోటీ

రాయ్‌బరెల్లీ నియోజక వర్గంలో ప్రధాని ఇందిరా గాంధీతో శ్రీ నేత్ పోటీ చేస్తున్నారు. వీరిద్దరు పరస్పర విరుద్ధమైన ఆశయాలు కలవారు. శ్రీ నేత్ హిందూమహాసభ నాయకుడు. ప్రధానితో గెలవడం ఈయనకు అసాధ్యమైనా, శ్రీ నేత్‌తో పోటీ గట్టి పోటీ అనే చెప్పాలి. శ్రీ నేత్ 1952 లో హైలానా అజాద్‌తో పోటీ చేసి ఓడిపోయారు. తర్వాత 1957, 62 ఎన్నికలలో ఆయన షాజహాన్‌పూర్ నియోజక వర్గం నుంచి లోకసభకు ఎన్నిక అవుతూ వచ్చారు.

1952, 1957 ఎన్నికలలో రాయ్ బరెలీ నియోజక వర్గం నుంచి శ్రీమతి ఇందిరా గాంధి భర్త శ్రీ ఫిరోజ్ గాంధి పోటీచేసి గెలిచారు. 1962 లో ఈ సీటు నుంచి పోటీ చేయవలసిందిగా శ్రీమతి ఇందిరా గాంధిని కోరారుగాని, ఆమె అందుకు అంగీకరించలేదు. అప్పుడు కాంగ్రెసు అభ్యర్థిగా శ్రీ దినేష్ సింగ్ పోటీచేసి గెలుపొందారు. ఆయనకు 92,134 వోట్లు రాగా ఆయన ప్రత్యర్థులందరికి కలిపి 96,324 వోట్లు వచ్చాయి. కాని, ఈ నియోజకవర్గంలోని ఎనిమిది అసెంబ్లీ నియోజకవర్గాలలోను అరీంటిని జనసంఘం, ఎస్. ఎస్. పి. గెలుచుకున్నాయి.

ఈసారి ఈ నియోజకవర్గంలో 4,76,360 వోట్లు వున్నాయి. శ్రీమతి గాంధి, నేత్‌కాక, అరుగురు అభ్యర్థులున్నారు, నేత్‌ను జనసంఘం, ఎస్.ఎస్.పి. బలపరుస్తున్నాయి.

నేత్ ఇప్పటి పార్లమెంటు సభ్యుడు. 1957, 62 ఎన్నికలలో ఆయన షాజహాన్‌పూర్ నియోజక వర్గం నుంచి లోకసభకు ఎన్నిక అవుతూ వచ్చారు. నేత్ గోవధ నిషేధోద్యమవాది. ఇక ఇక్కడ వున్న ముస్లిం ఓట్లన్ని శ్రీమతి ఇందిరా గాంధీకే పడతాయి.

రాయ్‌బరేలీ లక్నోకు అగ్నేయంగా 50 మైళ్ళ దూరంలో వుంది. పండిట్ మోతీలాల్ నెహ్రూ ఇక్కడే ఉప్పు సత్యాగ్రహాన్ని ప్రారంభించారు. అప్పుడు ఆయన మనుమరాలైన బాల ఇందిర ఆయన ప్రక్కనే వుంది. తదితర ఎన్నికల ప్రచార సందర్భంలో 1952, 1957 సంవత్సరాలలో శ్రీమతి ఇందిర ఈ నియోజక వర్గంలో పర్యటించింది.

నేత్ పెద్ద వ్యాపారస్తుడు. ఆయనకు అనేక నగల దుకాణాలు వున్నాయి.

కామరాజ్‌తో విద్యార్థి పోటీ

మద్రాసు రాష్ట్రంలోని విరుధ్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్‌తో 28 సంవత్సరాల వయస్సుగల విద్యార్థి నాయకుడు శ్రీ పి. శ్రీనివాసన్ పోటీ చేస్తున్నారు. శ్రీ కామరాజ్ వయస్సు 64 సంవత్సరాలు. శ్రీ శ్రీనివాసన్ న్యాయశాస్త్ర విద్యార్థి. శ్రీ కామరాజ్, నాడార్ కులస్థుడు కాగా, శ్రీ శ్రీనివాసన్ ది నాయుడుకులం. శ్రీనివాసన్‌ను డి. ఎం. కె. ఇతర ప్రతిపక్షాలు బలపరుస్తున్నాయి.

1962 ఎన్నికలలో శ్రీ కామరాజ్‌తో సాత్తూరు నియోజకవర్గం నుంచి ఒక స్వతంత్ర పార్టీ అభ్యర్థి పోటీచేశాడు, అతడిని డి. ఎం. కె. బలపరిచింది. అప్పుడు కామరాజ్‌కు 46,951 వోట్లు రాగా ప్రత్యర్థికి 33,516 వోట్లు వచ్చాయి. అప్పుడు కామరాజ్ ముఖ్యమంత్రి. ఇప్పుడు ఆయన అఖిలభారత నాయకుడు. పోతే, ఈ అయిదేళ్ళలోను డి.ఎం.కె. బలం పెరిగింది.

ఇద్దరు బ్రహ్మచారుల పోటీ

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ పి.సి. సేన్‌తో బంగ్లా కాంగ్రెసు నాయకుడు శ్రీ అజయ్ ముఖర్జీ అరామ్‌బాగ్ నుంచి పోటీచేస్తున్నారు. ఈ స్థానాన్ని 1957, 62 ఎన్నికలలో పెద్ద మెజారిటీతో శ్రీ సేన్ గెలుచుకున్నారు. ఈ ప్రాంతంలో కాంగ్రెసుకు ఆయన అదినుంచి పెట్టనికోట. ఆయనను అక్కడ అరామ్‌బాగ్ గాంధీ" అంటారు.

పోతే, ఆయనతో పోటీచేస్తున్న శ్రీ ముఖర్జీకి మిడ్నాపూర్ జిల్లాలో మంచి పలుకుబడి వుంది. ఈయన కాంగ్రెసులో వున్నప్పుడు చిత్తరంజన్ దాసుడని పేరు సంపాదించుకున్నారు; మరి ఈ సారి శ్రీ ముఖర్జీ కాంగ్రెసుకు వ్యతిరేకి అయినందున కాంగ్రెసు వ్యతిరేక వోట్లు ఆయనకు హెచ్చుగా పడవచ్చు. మొత్తంమీద ఈ నియోజక వర్గంలో జరుగుతున్న ముఖామఖి పోటీ తీవ్రమైనదనే చెప్పాలి. (సశేషం)

ఢిల్లీలో గడియారాల గిరాకీలోని కిటుకు

యమునాతీరే
—శ్రీ ఎ. రామసంజీవి

ఢిల్లీ పార్లమెంటు వీధిలో హిందుస్తాన్ మెషిన్ టూల్స్ వారి కార్యాలయం వున్నది. అక్కడబెంగుళూరు హెచ్.ఎం.టి ఫ్యాక్టరిలో తయారయిన చేతి గడియారాలు అమ్ముతారు. సాధారణంగానే ఈ గడియారాలకు మంచి గిరాకీ వున్నది. కాని ఇటీవల కొన్ని రోజులుగా వీటికి గిరాకి విపరీతంగా హెచ్చిపోయింది. రోజుకు అయిదువందల గడియారాలవరకు అమ్ముడుపోతున్నాయి. ఈ గడియారాలను కొనదలచుకునేవారి "క్యూ" నానాటి పెరుగుతున్నది!

ఇందుకు కారణం ఏమిటి?

ఎన్నికలలో అభ్యర్థులుగా నిలుచుంటున్నవారు ముఖ్యంగా మంత్రులు, పార్లమెంటు సభ్యులు-తమ తమ అనుయాయులకు, ఎన్నికల కృషిలో తమకు తోడ్పడుతున్నవారికి వంచిపెట్టడానికని వాటిని కొంటున్నారట!

ఈ గడియారాల దుకాణానికివలెనే రాజధానిలోని ముద్రణాలయాలకు కూడా గిరాకీ హెచ్చింది. అభ్యర్థులకువలసిన కరపత్రాలు, పోస్టర్లు, కార్డులు రాత్రింబవళ్ళు ముద్రించడం ద్వారా ముద్రణాలయాలు బాగా డబ్బు చేసుకుంటున్నాయి అలాగే ఆటోరిక్షాలు. ఎన్నికల ప్రచారానికని కార్లు, జీపులు లేని వారు-ఆటోరిక్షాలను రోజుకు 70 రూపాయలవరకు అద్దెఇచ్చి వాడుకుంటున్నారు. దీనితో సామాన్య ప్రజలకు ఆటోరిక్షాలు దొరకడం కొంత కష్టతరమవుతున్నది.

ఇక, వీధులవైపు గోడలు రకరకాల కాగితాలతో, "నినేదనా"లతో నిండారోవణలతో, వాగ్దానాలతో నిండిపోతున్నాయి. ప్రొద్దున, సాయంత్రం పది, పదిహేనుమంది "పెద్ద మనుషులు" ఒక గుంపుగా బయలుదేరడం, వారిమధ్య ఏదో ఒక జెండా ఎగురుతుండగా వారిలో ఒకానొకరు మొహం మీద నీగు, భయం, గర్వం కలిగిన నవ్వులాట, దానిని పెదవులపై వెలిగించుకుని ఆర్పుతూ వుండడం, మరొకరు ఆయనను పరిచయంచేసి వారికి మీ "పవిత్రమైన", "అమూల్యమైన" ఓటును వేయవలసిందిగా ప్రార్థించడం జరుగుతున్నది.

వెనుకటి ఎన్నికలలోవలె ఈ సారి పెద్ద పెద్ద ఎన్నికల సభలు జరగడంలేదు. ప్రజలను సమ్మోహితులుగా చేసి గంటల కొద్ది కూర్చోబెట్టి మాట్లాడగల నాయకులు లేరు. విద్య, దానికన్న ఎక్కువగా దైనందిన జీవితంలో నానాటికి హెచ్చుతున్న కష్టాలు—ప్రజలలో ఉపన్యాసాలు వినే ఓపికను హరించి వేశాయి. కనుక ఓట్లు కావలసిన వారందరు పోస్టర్లు, ఉత్తరాలు, వ్యక్తిగతంగా కలుసుకోవడాలు వంటి పద్ధతులను అవలంబిస్తున్నారు. ఒకటి రెండు పార్టీలు డాక్యుమెంటరీ చిత్రాల వంటి వాటిని సినిమా థియేటర్లలో ప్రదర్శిస్తున్నాయి.

ఇన్నిటిలోను కొట్టవచ్చినట్టు కనపడేవి వాల్‌పోస్టర్లు, రోడ్ల కడ్డంగా కట్టిన అరీలు. ఢిల్లీలో ఏక బిగిని మూడు ఎన్నికలు జరగనున్నాయి. లోకసభకు, మెట్రోపాలిటన్ కౌన్సిల్‌కు, కార్పొరేషన్‌కు ఒకేసారి ఎన్నికలు జరుగుతున్నాయి. వీటిలో సహజంగా కాంగ్రెసు అభ్యర్థిక స్థానాలకు అభ్యర్థులను నిలబెట్టింది. ఇంచుమించు కాంగ్రెసుతో సరిసమానంగా పోటీ చేస్తున్నది జనసంఘం. ఢిల్లీ జనసంఘం సభ్యులలో దాదాపు రెండువేలమంది ముస్లిమ్‌లు వున్నారన్న విషయం చాలా ఆసక్తికరమైనది.

ఈ విధంగా మూడు ఎన్నికలు ఒకసారి జరగనుండడంలో రోడ్లకు అడ్డంగా వేలాడదీసిన బట్టల తోరణాలు ఒక్కొక్క దాని మీద ముగ్గురేసి అభ్యర్థుల పేర్లు కన్పిస్తున్నాయి. ముఖ్యంగా కాంగ్రెసు, జనసంఘం తోరణాలు, అక్కడొకటీ అక్కడొకటిగా రిపబ్లికన్ పార్టీతోరణాలు కన్పడుతున్నాయి. ఇండిపెండెంటు అభ్యర్థులు అధికంగానే వున్నారు.

ఈ ఇండిపెండెంటుఅభ్యర్థి ఒకరుఅసలు పార్టీలకు ఓటు వేసేటంత అవివేకం వేరే లేదని, తాను కనుక ఎన్నికయి అధికారం తనకు వస్తే గత 20 ఏళ్ళలో అన్యాయంగా అణచివేసిన వారందరిని ఉరితీయించేస్తానని వాగ్దానం చేస్తున్నారు. మరొక ఇండిపెండెంటు నాకు ఓటు వెయ్యకపోతే మానండి, కాని అదిగో - వారికి మాత్రం వెయ్యకండి" అంటున్నాడు.

విచిత్రమైన వివాదం

మరొక ఇండిపెండెంటు అభ్యర్థి వైఖరి మరేవింతగా వుంది. అతడి కాలాకు పోస్టర్లలో "నాకు ఓటు వెయ్యకండి!" అని తాటికాయంత అక్షరాలలో వున్నాయి. ఇదేమిటి అందరు ఓటువెయ్యండోఅని ఆర్తనాదాలు చేస్తుంటే ఈ మహానుభావుడు ఓటు వద్దంటా దేమిటి? ఆ భాగ్యానికి ఎన్నికలలో అభ్యర్థిగా పాల్గొనవేల అనుకోవచ్చు మీరు. కాని ఆ క్రింద వదివితే, "మీకు పరిపాలనలో అవినీతి కావలెనంటే, నగరంలో మురికి కావలెనంటే. ఆహారంలో కల్తీ కావలెనంటే పాలక వర్గ లో అశిత పక్ష పాతం కావలెనంటే, ధర లెప్పుడు పెరుగుతూనే వుండవలెనని వుంటే. గూండాగిరి సుఖంగా పెత్తనం చలాయించవలెనని వుంటే, మీ ఓటు నాకు వెయ్యకండి" అని వివరణ కన్పిస్తుంది. ఎన్నికల వాల్ పోస్టర్‌లకు గనుక సాహిత్య అకాడమీ బహుమతి వంటిది వుంటే దీనికి తప్పక ఇవ్వవచ్చునని పిస్తుంది.

పోతే, ఎన్నికలకు సంగీతం, కవిత్వాలు కూడా యథావిధిని తోడ్పడుతున్నాయి. అంత్యప్రాసలతో కూడిన ద్విపద కవితలవంటివి సులభంగా పిల్లలు కంఠతా పట్టి అరుస్తూ తిరగగలిగినవి బాగా చలామణీలో వున్నాయి.

"ఐచ్చే ఐచ్చేకా లల్కార్ బదలో బదలో ఎ సర్కార్" అన్నది ఒక ఉదాహరణ.

ఇలా దేశ కవిత ఒకవైపు చలామణీ అవుతుండగా, నగరంలో కాస్త పాశ్చాత్య ప్రభావం సోకిన నాగరికులు నివసించే పేటలలో ఆయా పార్టీల వారు రాక్ అండ్ రోల్ పాటలు, జాజ్ వాద్యపు రికార్డులు వినిపిస్తూ సుఖ్య మధ్య "మా పార్టీకే మీ ఓటు" అంటున్నారు.

సరే, ఇంచుమించు సగం ఇళ్ళపైన, దుకాణాలపైన ఏదో ఒక జెండా ఎగురుతున్నది. ఇప్పటి వరకు నగరంలో ఎగురుతున్న జండాలను బట్టి చూస్తే—జనసంఘం వారి కాషాయి రంగు జెండాలే ఎక్కువ కనిపిస్తున్నాయి. కాని, ఈ జండాలన్నీ వాటిని చాలా మంది గృహస్తులు, దుకాణదారులు ఒక విధమైన అలంకారం కింద భావిస్తున్నట్టు కూడా అనిపిస్తూన్నది. ఒకానొక టార్పర్ షాప్ ఆసామీ టికి మూడు రకాల జండాలను తన దుకాణం మీద ఎగరవేసి మూడు పార్టీల వారూ అతని ఓటు ఎవరికి అని తేల్చుకోనివ్వకుండా చేశాడు.

చెప్పుకోదగిన మరొక ముఖ్యఅంశం ఏమిటంటే, ఢిల్లీలో జరిగిన ఎన్నికల సభలలో ఎక్కడా దేశంలోని ఇతర భాగాలలోవలె అల్లరులేమీ జరగలేదు.

ఫిబ్రవరి మొదటి తేదీవరకు ఏమీ కనిపించని ఎన్నికల సంరంభం ఒక్క బిగిని రాజధానిని ఆవరించింది. ఈ ఎన్నికల కురుక్షేత్రంలో దేవదత్తాలను, పాంచజన్యాలను పూరిస్తున్నారు.

చలిగ్గి, ఎండ వేడిమి హెచ్చుతున్నది. దానితో బాటే ఎన్నికల వేడిమీ హెచ్చుతున్నది.

చూడాలి మరి దేశ రాజధానీ వాసుల ఇష్టాయిష్టాలు ఎలా వుంటాయో?

కోతుల ఆటద్వారా వోట్ల వేట

లక్నో, ఫిబ్రవరి 14— ఉత్తరప్రదేశ్‌లో ఎన్నికల ప్రచారానికి కోతులు కూడా ఉపయోగపడుతున్నాయి.

గ్రామప్రాంతాలలో కొందరు అభ్యర్థుల తరఫున పనిచేస్తున్న కార్యకర్తలు తమ వెంట మర్కటాల జంటను తీసికొని వెడుతున్నారట. వారు సభలకు ముందు కోతులను ఆడిస్తున్నారట. ప్రజలు కండోపపండాలుగా హాజరవుతున్నారట.

కోతుల ఆటతో ప్రేక్షకులను అలరింపజేసిన తర్వాత ప్రచారకులు తమ అభ్యర్థులకు వోట్లివ్వమని అడుగుతున్నారు.

ఎన్నికల తొలిఘట్టం

(1 వ పేజీ తరువాయి)

స్థానాలకు మొత్తం 415 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు.

--ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ తిమ్మా చిత్తూరుజిల్లాలోని వాయల్పాడు నియోజక వర్గానికి పోటీ చేస్తున్నారు శ్రీ కాకాని వెంకటరత్నం పోటీచేస్తున్న ఉయ్యూరు. శ్రీ కొప్పన హనుమంతరావు పోటీచేస్తున్న ముదినేపల్లి. శ్రీ జె.వెంగళరావు పోటీచేస్తున్న పేనూరు. వీరివలె శ్రీ ఎం.వి.ఎస్ నుబ్బరాజు పోటీచేస్తున్న కొత్తపేట నియోజక వర్గాలకు రేపు పోలింగ్ జరుగుతుంది.

రేపు పోలింగ్ జరుగనున్న అసెంబ్లీ నియోజకవర్గాలలో ఆహారమంత్రి శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి పోటీచేస్తున్న దోర్నకల్లు, మాజీ మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్. పోటీ చేస్తున్న భువనగిరి, సాంఘిక సంక్షేమ శాఖామంత్రిణి శ్రీమతి సదాలక్ష్మి పోటీ చేస్తున్న ఎల్లారెడ్డి నియోజకవర్గాలు కూడా వున్నాయి

15 వ తేదీన ఈ క్రింది నియోజక వర్గాలలో పోలింగ్ జరుగుతుంది.

శ్రీకాకుళం : పాతపట్నం, కొత్తూరు, నాగూరు, పార్వతీపురం, సాలూరు, వజ్రకూరు, పాలకొండ.

విశాఖపట్నం జిల్లా : గజపతి నగరం, భోగాపురం పాడేరు, చింతపల్లి.

తూర్పు గోదావరిజిల్లా : తాళ్ళరేవు, చెయ్యేరు, ఆళ్ళవరం, అమలాపురం, కొత్తపేట నగరం, రాజోలు.

పశ్చిమ గోదావరి జిల్లా : నర్సాపురం, పాలకొల్లు, ఆచంట భీమవరం, ఉండి, పెనుగొండ, అత్తిలి.

కృష్ణాజిల్లా : కంకిపాడు, గన్నవరం, ఉయ్యూరు, గుడివాడ, ముదినేపల్లి, కైకలూరు, మల్లేశ్వరం.

గుంటూరు జిల్లా: పొన్నూరు బాపట్ల, చీరాల, పరుచ

శాస్త్రీయ, సాంకేతిక రంగాలకు జాతీయ బడ్జెట్టు

పారిశ్రామిక పరిశోధనా మండలి అధ్యయన విభాగం సూచన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13—

శాస్త్రీయ విజ్ఞానాభివృద్ధికి ఒక విధానాన్ని రూపొందించే బాధ్యత కలిగిన కేంద్ర మండలి లేకపోవడం, శాస్త్రాభివృద్ధికి సమన్వితమైన బడ్జెట్టులేకపోవడం, పరిశోధన, నిర్వహణాది సమస్యలపై తగు సమాచార సేకరణకై యంత్రాంగం కొరత మొదలయినవి శాస్త్రీయ రంగంలో ఇండియా అభివృద్ధి మాంద్యానికి ప్రధాన కారణాలు

శాస్త్రీయ, పారిశ్రామిక పరిశోధనా మండలికిచెందినసర్వేసంస్థ "ఇండియాలో శాస్త్రీయ విధానం"పై జరిపిన పరిశీలనలో ఈ విషయాలను వెల్లడించింది.

అనేక ఇతర దేశాలలోవున్న విధంగా మన దేశంలో శాస్త్రీయ విజ్ఞానానికి సమన్వితమైన బడ్జెట్టు లేదని పరిశీలన వివరించింది.

ప్రస్తుతం బడ్జెట్టునీ రూపొందించే యంత్రాంగం పరిపాలనకు సంబంధించిన విషయాలనే పరిశీలనకు తీసుకొంటున్నదని, ఆ విధానం కొంత ఆధునికంగాను, కొంత సంప్రదాయ పద్ధతులను అనుసరిస్తున్నదని పరిశీలనలో తేలింది.

పైన్నుకు సంబంధించిన వివిధ రంగాలకు నిధుల కేటాయింపులో ఒక క్రమం లేదని, వివిధ మంత్రుత్వ శాఖల కోర్కెల మేరకు నిధులకేటాయింపు జరుగుతున్నదని వివరించబడింది.

శాస్త్రీయరంగంలో అనుసరిస్తున్న విధానాలు, కార్యక్రమాల సమీక్షకర్దం తగిన యంత్రాంగాన్ని ఏర్పాటు చేయవలసిన అవసరం ఎంతో కలదని ఈ పరిశీలనలో వివరించారు.

అంతర్జాతీయ సహకార సమన్వయాభివృద్ధికి ఒక జాతీయ యంత్రాంగం ఏర్పాటును సూచిస్తూ జాతీయ స్థాయిలో దానిని అమలుపరచాలని సిఫారసు చేశారు.

శాస్త్రీయ పరిశోధనకు సార్వభౌమత్వత్వరలో జాతీయ పరిశ్రమగా రూపొందించాలని, అందుకు ఈ పరిశీలక బృందం కొన్ని సూచనలను చేసింది.

పరిశోధన, అభివృద్ధి శేడీలు, పరిశోధన, నిర్వహణ సమస్యలపై సమాచారం మొదలగు వాని సేకరణకు ఒక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని, జాతీయ విధానాన్ని రూపొందించే మండలిని నియమించాలని, పైన్ము, టెక్నాలజీలకు జాతీయ బడ్జెట్టు వుండాలని కొన్ని సూచనలు చేశాయి.

ఈ కృషి జరిగినప్పుడే ఇండియాలో శాస్త్రీయ విజ్ఞానం మరింత వృద్ధి చెందగలదని పరిశీలనలో వివరించారు.

ఎన్నికలలో వస్తాదులకు గిరాకీ

ఆగ్రా, ఫిబ్రవరి 13— ఇక్కడ జరగబోయే ఎన్నికలలో వస్తాదులకు గిరాకీ పెరిగింది. వివిధ రాజకీయ పక్షాలు ఎన్నికల పనులలో ఆలస్యం జరగకుండా వీరి సహకారాన్ని కోరుతున్నారు. అందు నిమిత్తంవీరికి ఒక సభకు పది రూపాయలనుంచి నూరు రూపాయలవరకు ప్రతిఫలం ముట్టుతున్నది. ఈ ప్రతిఫలం ఆయా ప్రాంతాలలోని అల్లర్ల, ఉద్రిక్తతల తీవ్రతనుబట్టి వుంటున్నది (నా షెన్)

సర్కస్ డేరాకూలి 75 మందికి గాయాలు

ఒకరి మృతి

కలకత్తా ఫిబ్రవరి 14 — మిర్జాపూర్ పట్టణంలో మొన్నరాత్రి వడగండ్ల వర్షంతో వీచిన తుపాను గాలివల్ల సర్కస్ డేరా కూలి ఒకరు చనిపోయారు. 75 మంది గాయపడ్డారు. అదేసమయంలో పట్టణంలో విద్యుత్ సరఫరా ఆగిపోయి కూలిపడిన డేరాకింద మూడువందల మంది చిక్కుకొనిపోయారు. చుట్టుప్రక్కల ప్రజలు వెళ్ళి పోలీస్ సహాయంలో వారిని బయటికి లాగారు. తుపానుగాలివల్ల బాలా చెట్లు పడిపోయాయి. గాయపడిన వారందరికి చికిత్స నిమిత్తం ఆస్పత్రిలో చేర్చారు.

విజయవాడ తాలూకా ఆఫీసులో ఎలెక్షన్ ఆఫీసరుకు బ్యాలట్ పేపర్లను లెక్కపెట్టి ఇస్తున్న దృశ్యం

ఉత్తర వియత్నాంపై తిరిగి అమెరికా దాడులపట్ల ఉథాంత్ ఆందోళన

సమితి దౌత్యవర్గాలలో కూడా నైరాశ్యం

ఐక్యరాజ్యసమితి, ఫిబ్రవరి 14—

ఉత్తర వియత్నాంపై అమెరికా తిరిగి విమానదాడులు ప్రారంభించినందుకు ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి నేడు పత్రికా ప్రతినిధులపద్ద తన ఆందోళనను, నిరాశను వెలిబుచ్చారు

అయితే ఈ విషయంపై ఆయన ఇంకా అధికార రీత్యా ఎట్టి వ్యాఖ్య చేయలేదు.

హానోయ్‌తో శాంతి చర్చలు ప్రారంభం కావడానికి అవకాశమున్నదని భావిస్తున్న సమయ లో అమెరికా తిరిగి ఇలా విమానదాడులు ప్రారంభించినందుకు సమితి దౌత్యవర్గాలవారు ఆందోళన వ్యక్తం చేశారు.

అమెరికా తిరిగి బాంబులదాడి ప్రారంభించడాన్ని, అందుకు వాషింగ్టన్ పేర్కొన్న కారణాలను విన్న యిక్కడి జరిగిన ఒక విందులో సమితికి చెందిన సుమారు 60 మంది ప్రతినిధులు బ్రయిపేటుగా ఏమన్నారు.

అమెరికా బాంబుల దాడిని విరమించడానికి ముందు హానోయ్ నుంచి విస్తృతమైన ప్రకటన రావాలని ప్రెసిడెంట్ జాన్సన్ పేర్కొనడం వల్ల ముఖ్యంగా తటస్థ రాజ్యాల ప్రతినిధులు తమ సందేహాన్ని వెలిబుచ్చారు.

జాన్సన్ సైనికాధికారుల మాటలప్రకారం వ్యవహరిస్తున్నారని, ఆ సైనికాధికారులు చైనాలో అంతరంగిక విభేదాల కారణంగా అది వియత్నాం పోరాటంలో హెచ్చుగా కల్పించు కొనలేదు కనుక తమకే విజయం తథ్యమని భావిస్తున్నారని పలువురు అభిప్రాయపడుతున్నారు.

అమెరికా బాంబులదాడిని తిరిగి ప్రారంభించినదన్నవార్తరాకముందు సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంత్ ఒక ప్రకటన చేస్తూ ఉత్తర వియత్నాంపై బాంబుల దాడిని అమెరికా విరమిస్తే కొద్ది వారాలలోనే శాంతి చర్చలు ప్రారంభం కాగలవని తాను విశ్వసిస్తున్నానన్నారు.

జాన్సన్ ప్రకటన

వాషింగ్టన్, ఫిబ్రవరి 14— వియత్నాంపై శాంతి చర్చలకు తమవంతు తెరచే వున్నవని అమెరికా ప్రెసిడెంటు జాన్సన్ నిన్న ప్రకటించారు.

కాని క్రిస్మస్-నూతనసంవత్సర ప్రారంభ సందర్భంలో పోరాటం నిలుపుదలకు హానోయ్ అంగీకరించడం, దక్షిణ వియత్నాంలోని తన దళాలకు సప్లయిలు చేరవేయడానికే నన్నారు.

ఈ కారణంగా తాము తిరిగి దాడులు ప్రారంభించక తప్పనిపరిస్థితి ఏర్పడినదన్నారు.

తిరిగి విమానదాడులు

సైగాన్, ఫిబ్రవరి 14— అరు రోజుల విరామం తర్వాత అమెరికా విమానాలు నిన్న తిరిగి ఉత్తర వియత్నాంపై దాడి చేశాయి.

హో ఆరోపణ

హాంగ్‌కాంగ్, ఫిబ్రవరి 14— అమెరికా, సైగాన్ ప్రభుత్వాలుకలసి వియత్నాం ప్రజలపై మారణాయుధాలతో పోరాటం సాగిస్తున్నవని ప్రెసిడెంట్ హో ఆరోపించారు.

ఈ చర్చలు 1964 జనవరి ఒప్పందాలకు విరుద్ధమని అయన అన్నారు.

జాన్సన్‌కు కేబుల్

లండన్, ఫిబ్రవరి 14 — ఉత్తర వియత్నాంపై అమెరికా తిరుగుదాడు చేయడాన్ని తాము నిరసిస్తున్నట్లు తెలుపుతూ బ్రిటిష్ పార్లమెంటుకు చెందిన 40మంది లేబరుపార్టీ సభ్యులు నిన్న ప్రెసిడెంట్ జాన్సన్‌కు కేబుల్ పంపారు

బ్రిటన్ వైఖరి

లండన్, ఫిబ్రవరి 14— వియత్నాంలో పోరాటాన్ని ముగింపచేయడానికి ఇటీవల తాము జరిగిన కృషి పరిణమించడంకు బ్రిటన్ నిరాశ చెందింది.

అయితే ఇటీవల జెనీవా యుద్ధ విరమణ సమయంలో పరిణమించడిన అభిప్రాయాలకు హానోయ్ తగిన సహకార మివ్వక పోవడమే తిరిగి అమెరికా దాడులు ప్రారంభించడానికి కారణమని ప్రభుత్వ వర్గాలవారు తెలిపారు.

పోప్‌పాల్ కృషి కొనసాగింపు

వాటికన్‌సిటీ, ఫిబ్రవరి 14— ఉత్తర వియత్నాంపై అమెరికా తిరిగి దాడులు ప్రారంభించినందుకు పోప్‌పాల్ తన ఆవేదనాన్ని వ్యక్తం చేశారు.

అయితే శాంతిసాధనకోసం ఆయన తన కృషిని కొనసాగించగలరని వాటికన్ పరిశీలకులు తెలిపారు.

న్యూఢిల్లీలో ఉత్తర వియత్నాం కాన్సుల్ జనరల్ చర్చలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14— ఉత్తర వియత్నాం కాన్సుల్ జనరల్ గుయెన్ హోవా నిన్న విదేశాంగ, వ్యవహారాల శాఖ కార్యదర్శి శ్రీ టి.ఎన్. కౌల్‌ను కలుసుకున్నారు.

వియత్నాంలో శాంతి పరిణామాలను గురించి వారు చర్చించినట్లు తెలుస్తున్నది.

ఉత్తర వియత్నాంపై బాంబుల దాడిని అమెరికా నిలిపివేస్తే చర్చలకు హానోయ్ సుముఖత చూపగలదని హోవా చెప్పినట్టు తెలుస్తున్నది.

"లిట్టర్" బాక్సులు తెచ్చిన బెడద

పనాజీ, ఫిబ్రవరి 14 — ఇంటర్నేషనల్ క్లబ్ స్థానిక శాఖవారు నగరంలోని రెండు కీలక ప్రదేశాలలో ఏర్పాటు చేసిన "లిట్టర్" బాక్సులను (చెత్త పెట్టెలు) తొలగించాలని పోస్టల్ అధికారులు కోరారు. ప్రజలు వాటిని చూచి "లెటర్" బాక్సులని అపోహపడుతున్నారని వారు తెలియజేశారు.

కొందరు వేసిన ఉత్తరాలు అదృశ్యమైనట్లు ఆ విషయంపై దర్యాప్తు జరపగా ఆ ఉత్తరాలు లెటర్ బాక్సులలో బదులు లిట్టర్ బాక్సులలో వేయబడినవని తేలినట్టు పోస్టల్ అధికారులకు ఫిర్యాదులు వచ్చాయి.

ఆ క్లబ్ వారు నెలకొల్పిన "లిట్టర్" బాక్సులు పోస్టల్ డిపార్టుమెంట్ వారి పిల్లర్ బాక్సులను పోలి వున్నాయి.

లూనార్ ఆర్బిటర్-3

చంద్రమండలం సమీప కక్ష్యలోకి ప్రవేశం

వనడేనా(కాలిఫోర్నియా), ఫిబ్రవరి14— లూనార్ ఆర్బిటర్-3 ను చంద్రమండలం సమీపకక్ష్యలోకి మొన్న జయప్రదంగా పంపారు. బుధవారంనాడు చంద్రమండలాన్ని పోటోలు తీయడానికి అది సిద్ధంగా వున్నది.

ఇది సవ్యంగా జరిగినదని, భారత కాలమానం ప్రకారం నిన్నరాత్రి 11.43 గంటలకు ఇది చంద్రమండలం సమీపకక్ష్యలోకి ప్రవేశించినదని శాస్త్రజ్ఞులు చెప్పారు.

హైదరాబాద్ ఆకాశవాణి క్లబ్

హైదరాబాద్, ఫిబ్రవరి 14 — రాడియల సహాయార్థం ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం క్లబ్‌వారు చేస్తున్న కృషిని గుజరాత్ గవర్నర్ శ్రీ మెహ్తా నవాజ్‌జంగ్ ప్రశంసించారు.

ఆకాశవాణిక్లబ్ గతసాయంత్రంఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమం సందర్భంగా జరిగిన సభలో ప్రసంగిస్తూ శ్రీమెహ్తా నవాజ్‌జంగ్ పై విధంగా ప్రశంసించారు.

ప్రధాని జమునివారణ నిధి సహాయార్థం ఈ కార్యక్రమాన్ని రవీంద్రభారతిలో ఆకాశవాణి క్లబ్ ఏర్పాటుచేసింది.

జంటనగరాలలో నేడే పోలింగ్

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఫిబ్రవరి 14 —

జంట నగరాలలో 6.88 లక్షల మంది ఓటర్లు తమ ఓట్లను సద్వినియోగం చేసుకొనడానికి ఇంకా కొన్ని గంటల వ్యవధి మాత్రమే వున్నది.

ఇది ఇలావుంటగా పనకొండ అసెంబ్లీ స్థానాలకు 34 మంది అభ్యర్థులు. రెండు లోకసభ స్థానాలకు తొమ్మిది మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు.

ఆయా రిటర్నింగ్ ఆఫీసర్ల వద్ద ఏర్పాటు చేసిన తమ పోలింగు ఏజెంట్ల నియామకం పత్రాలపై అభ్యర్థులందరూ సంతకాలు చేసి ఇవ్వాలి.

ఈ పత్రాలపై సంతకాలుచేసి ఇవ్వడానికి హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్‌కు వెళ్ళిన వారిలో మంత్రులు మీర్ అహ్మద్ అలీఖాన్, టి.వి. గుడిమూర్తిలూ వున్నారు.

తొమ్మిది అసెంబ్లీ నియోజక వర్గాలకు హైదరాబాద్ లోకసభ నియోజక వర్గానికి ఓట్ల లెక్కింపు మునిసిపల్ కార్పొరేషన్‌లో జరుగుతుంది, కాగా రెండు అసెంబ్లీ స్థానాలకు, సికింద్రాబాద్ లోకసభ నియోజక వర్గానికి కార్పొరేషన్‌కు చెందిన సికింద్రాబాద్ డివిజన్‌లో లెక్కింపు జరుగుతుంది

కొన్ని ఎన్నికల కార్యాలయాలలో కార్యకర్తలు ఇంకా ఓటర్లజాబితాలను పోలింగు కేంద్రాల వివరాలు మొదలగు వివరాలతో టి.టి.జి ఇ.టి. కార్యక్రమంలో నే వున్నారు.

ఇ డిపెండెంట్ అభ్యర్థులతోపాటు వివిధ పక్షాల నాయకులు బాగా ఓటర్లకు చిట్టచివరి సారిగా వారి మద్దతును కాంక్షిస్తూ విజ్ఞప్తి చేశారు.

ఓటర్లు తమ ఓట్లను వినియోగించే సమయంలో జాగ్రత్తగా యోచించాలని కష్టాలతో పాడినట్టి రాయస్పటికి జాతి ప్రగతిని దృష్టిలో వుంచుకొనాలని ప్రతిపక్షాల ప్రచారానికి మోసపోయి అంధకారం లోనికి పోవాలో నిర్ణయించుకోవాలని శ్రీ ఎర్రం సత్యనారాయణ విజ్ఞప్తి చేశారు.

నగరంలో బందోబస్తు ఏర్పాట్ల విషయంలో పోలీసులు నిర్విరామంగా కృషి చేస్తున్నారు.

పోలీసు డిప్యూటీ కమిషనర్ శ్రీ జి హనుమంత నాయుడు, స్పెషల్ బ్రాంచి డిప్యూటి కమిషనర్ పోలీసు కంట్రోల్ రూమ్‌లో కూర్చొని తమ కార్యకలాపాలను అప్పుడే ప్రారంభించారు.

కంట్రోల్ రూమ్‌కు ఎదుట కమిషనర్ కాంప్ కార్యాలయం నిమిత్తం ఒక గుడారాన్ని ఏర్పాటు చేశారు.

జంటనగరాలలో పరిస్థితులను గమనిస్తూ పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ కూడా రేపు కంట్రోల్ రూమ్‌లో గడుపుతారు.

నేటి సాయంత్రం జంటనగరాలలో బార్సు కల్లు దుకాణాలు మూసివేయడంతోసద్యపానియాలు బహిరంగంగా అమ్మకం కావడం లేదు.

ఎన్నికల ఫలితాల ప్రకటన

22 వ తేదీ మధ్యాహ్నం ప్రారంభమై 23 న సమాప్తి

హైదరాబాద్, ఫిబ్రవరి 13. అసెంబ్లీ నియోజకవర్గాల ఫలితాలను ప్రకటించడం ఫిబ్రవరి 23 వ తేదీకో పూర్తి అవుతుంది. ఫలితాల ప్రకటన 22 వ తేదీ మధ్యాహ్నం ప్రారంభమవుతుంది.

పార్లమెంటరీ నియోజక వర్గాలన్నింటి ఫలితాలను ఒకే రోజులో ప్రకటిస్తారు. అంటే 24వ తేదీన.

ఎన్నికలలో అభ్యర్థులు అనగా 21వ తేదీన 1.4 అసెంబ్లీ నియోజకవర్గాలలో పోలింగ్ జరుగుతుంది. ఈ నియోజకవర్గాలన్నింటిలోనుకలిపి మొత్తం 85, 24, 670 మంది ఓటర్లు వున్నారు.

ఎన్నికలలో రెండవరోజైన 18వ తేదీన 44,70,766 మంది ఓటర్లున్న 61 నియోజకవర్గాలలో పోలింగ్ జరుగుతుంది.

కొయ్యలగూడెంలో విద్యార్థులకు ఉపకార వేతనాల ప్రదానం

కొయ్యలగూడెం, ఫిబ్రవరి 14 — స్థానిక గిడా గెరటయ్య హయ్యర్ సెకండరీ స్కూలుకు తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం శ్రీమతి కానుమిల్లి వెంకటరత్నమ్మ ఇచ్చినది. 50వేలపై వచ్చేవడ్డీని ప్రతి సంవత్సరం ఆ సంస్థ పేరుతో ప్రతి తరగతిలోను ప్రథమ, ద్వితీయులుగా హెచ్చుకులు వచ్చిన వారికి ఇస్తున్నట్లుగానే మొన్న 19 మంది బాలబాలికలకు ఉపకార వేతనాలను శ్రీమతి వెంకటరత్నమ్మ ప్రదానం చేశారు.

జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ ఎస్. వీరయ్య చౌదరి అధ్యక్షతన సభ జరిగినది. శ్రీమతి వెంకటరత్నమ్మకు ఉపాధ్యాయులు, విద్యార్థి బృందం సన్మానం చేసి, జ్ఞాపకచిహ్నం సమర్పించారు. శ్రీ పి. బి. రంగారావుగారు సన్మాన సభకు అధ్యక్షత వహించారు. శ్రీ ఎస్. వీరయ్యచౌదరి సభను ప్రారంభిస్తూ శ్రీమతి వెంకటరత్నమ్మ దాన శీలతను అభినందించారు.

సభలో శ్రీయుతులు తంగిరాల పట్టాభి, కలగర సూర్యనారాయణ, అనిపెద్ది శేషయ్యశర్మ, వడ్డారి అచ్యుతరామయ్య శ్రీమతి వెంకటరత్నమ్మ దర్శగుణాలను కొనియాడారు.

జార్జిటౌన్‌లోని ఒక వర్తకుని మంచి నడవడికకు రేజర్ బ్లేడ్లను అధికమొత్తం స్వాధీనం

జార్జిటౌన్‌లోని ఒక వర్తకుని మంచి నడవడికకు రేజర్ బ్లేడ్లను అధికమొత్తం స్వాధీనం చేసినుకుని, రెండు వేల రూపాయల జరిమానా విధిస్తూ సెంట్రల్ ఎక్సయిజ్ కలెక్టర్ జారీచేసిన ఉత్తరువును మద్రాసు హైకోర్టు ధ్రువపరచింది.

మధులిమాయేను గెల్పించడానికి దీక్ష

మాంఛెస్టర్, ఫిబ్రవరి 13 — మాంఛెస్టరుకు కొన్ని మైళ్ళ దూరంలో ఒక గ్రామం వద్ద ఎస్. ఎస్. సి. నాయకుడు శ్రీ మధులిమాయేపై కొందరు దాడిచేయడాన్ని నిరసిస్తూ నేడు ఇక్కడ ప్రభుత్వ నిషేధాజ్ఞల ఉల్లంఘిస్తూ కొన్ని వేలమంది పెద్దఎత్తున ప్రదర్శనం జరిపారు.

వీరంతా స్థానిక బొరోహాలులోనుండి ఆ నియోజక వర్గంనుంచి శ్రీ లిమాయేను గెల్పించి తీరాలని దీక్ష పూనారు.

శ్రీ నంబూద్రిపాడ్‌కు స్వల్ప గాయాలు

అలెప్పీ, ఫిబ్రవరి 13— ఇక్కడికి 25 మైళ్ళ దూరంలోగల పుంపుర వద్ద ఒక ఎలక్ట్రిక్ స్థంభానికి అతివాద కమ్యూనిస్టు నాయకులు శ్రీ నంబూద్రిపాడ్ కారు గుద్దుకొని ముఖంపై స్వల్ప గాయాలు తగిలినవి. కండ్ల అద్దాలు పగిలిపోయాయి. కారు డ్రయివరుకు మరికొన్ని గాయాలు తగిలాయి.

ఇద్దరికి గాయాలు

కడలూరు, ఫిబ్రవరి 13— నెల్లికుప్పంలో కాంగ్రెసు కార్యాలయం ముందు రాళ్ళు పడిన సంఘటనలో ఇద్దరికి గాయాలు తగిలాయి. ఈ ఇద్దరిని స్థానిక ఆస్పత్రిలో చికిత్స నిమిత్తం చేర్చారు. కాంగ్రెసు కార్యాలయం ముందుపుంచిన రెండు కార్లు, ఒక మోటారు సైకిల్ కూడా నష్టపడినవి. ఈ సంబంధంలో ఇద్దరు అరెస్టు చేయబడ్డారు.

ఒకరి మృతి, పలువురికి తీవ్ర గాయాలు

క్విలన్, ఫిబ్రవరి 13— ఇక్కడికి 45 మైళ్ళ దూరంలోగల పడమటికిళాలో తీసిన సినిమాల ఊరేగింపులో ఒక ట్రక్కుమీంచి ఐదుగురు వ్యక్తులు క్రిందపడటంలో ఒకరు చనిపోయారు. పలువురికి తీవ్రమైన గాయాలు తగిలినవి. ఈ సంఘటన నిన్న జరిగింది.

ఒక ఇండిపెండెంట్ అభ్యర్థి జీపుకు అమర్చబడిన లౌడ్‌స్పీకరును కేరళకాంగ్రెస్ మద్దతుదార్లు నష్టపరచారు. ఈ సంఘటన కోలంబాంగ్‌లో జరిగింది.

నగరంలో కుటుంబ నియంత్రణ శిక్షణ కేంద్రం

రాజోలు, ఫిబ్రవరి 14—పాలగన్నవరం పంచాయతీ సమితికి చెందిన నగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యాన నగరంలో కుటుంబ నియంత్రణ పునశ్చరణ శిక్షణ శిబిరానికి మొన్న కేంద్ర ఆరోగ్యశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ బి. ఎన్. మూర్తి ప్రారంభోత్సవం చేశారు. సమితి ప్రెసిడెంటు శ్రీ బోళ్ళ వెంకటసత్యనారాయణ మూర్తి అధ్యక్షత వహించారు. ఆరోగ్య కేంద్రం డాక్టరు శ్రీ బి రామస్వామి కార్యక్రమాన్ని వివరించారు.

ఫిబ్రవరి 13 నుంచి 17వ తేదీ వరకు విశోపీయాలో జరగనున్న ఆఫ్రో-ఆసియన్ సామరస్య సాధనోద్యమ మండలి ఎనిమిదవ సమావేశంలో పాల్గొనడానికి డాక్టర్ అనూప్ సింగ్, శ్రీ సి. ఎస్. మాలవియల నాయకత్వాన భారత ప్రతినిధివర్గం ఫిబ్రవరి 11వ తేదీన బయలుదేరి వెళ్ళనుంది న్యూఢిల్లీవార్త.

కొఠారి కమిషన్ సిఫారసుల అమలు ఆవశ్యకత

రాష్ట్ర విద్యాశాఖ డైరెక్టర్ శ్రీ రాజగోపాల్ వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) విజయవాడ, ఫిబ్రవరి 13 —

విద్యా సమస్యలపై కొఠారి కమిషన్ సమర్పించిన నివేదిక ఉత్తమ విద్యాపద్ధతిని, దానిలోని ప్రధానమైన సిఫారసులను తప్పనిసరిగా అమలుపరచాలని నేటి సాయంత్రం ఇక్కడ రాష్ట్ర విద్యాశాఖ డైరెక్టర్ శ్రీ ఎం వి. రాజగోపాల్ పేర్కొన్నారు.

నేటి టీవర్సు గిల్డు ఆధ్వర్యాన హాంటి నారీ ఉన్నత పాఠశాలలో శ్రీ కుప్పాటి కృష్ణమూర్తి అధ్యక్షతన జరిగిన ఉపాధ్యాయులసభలో ప్రసంగిస్తూ, ఆయనపై విధంగా అన్నారు.

నేటి టీవర్సు గిల్డు కార్యదర్శి శ్రీ వి. ధర్మారావు స్వాగతం చెప్పారు.

హాంటిసోరీ స్కూలు ప్రధానోపాధ్యాయిని శ్రీమతి వి. కోటేశ్వరమ్మ, గిల్డు కార్యదర్శి శ్రీ వి. ధర్మారావు విద్యాశాఖాధికారి వారికి స్వాగత వచనాలను సమర్పించారు.

పట్టణ ప్రాథమికోపాధ్యాయ సంఘ కార్యదర్శి శ్రీ పి. వి. సుబ్బారావు వినతి పత్రాన్ని సమర్పించారు. కాసల మండల సభ్యుడు శ్రీ వి. శ్రీరామమూర్తి విద్యాశాఖ డైరెక్టరును పరిచయంచేశారు.

శ్రీ ఎం. వి. రాజగోపాల్ ప్రసంగిస్తూ నేటి విద్యావిధానం తప్పనిసరిగా మార్పు చెందవలసిన అవసరంకలదని, దీనికై ఉపాధ్యాయులు, పరిపాలనా యంత్రాంగం కృషి సల్పాలని అన్నారు.

కొఠారి కమిషన్ నివేదిక 670 పేజీలతో కూడుకొని వున్నదని, 19అధ్యాయాలు కలవని, దానిలో ప్రథమ ఆరు అధ్యాయాలు ప్రధానమైనవని ప్రతి ఒక్కటి దానిలోని ముఖ్యమైన విషయాలను అవగాహన చేసుకోవాలని తెలియజేశారు.

దేశభవిష్యత్తు విద్యాలయాల తరగతులలో రూపొందుతుందని కొఠారి కమిషన్ పెట్టిన బుద్ధిగల అభిప్రాయం సరియైనదని అయన పేర్కొన్నారు.

దేశంలో సాంకేతిక విద్య ప్రాధాన్యాన్ని గురించి విద్యావిధానం సాంప్రదాయిక సమాజ దశనుంచి మార్పు చెందవలసిన అవసరం కలదని అన్నారు.

మనం అనేక విషయాలలో విజ్ఞానాన్ని ఇతర దేశాలనుంచి దిగుమతి చేసుకొనడం తప్ప పరిశోధనలు సాగించడంలేదని పరిశోధనలు సాగించి కొత్త విషయాలను కనిపెట్టాలని ఆయన తెలియచేశారు.

విద్యావంతులలోవున్న "వైట్ కాలరు" మనస్తత్వాన్ని నిర్మూలించడానికి ప్రాథమిక విద్యాదశనుంచి పోస్టు గ్రాడ్యుయేట్ దశవరకు ఏని అనుభవం, సాంఘిక సేవ, ఒకే సేవనల్ ఎడ్యుకేషన్‌ను పెంపొందించాలని కొఠారికమిషన్ నివేదించినట్టుఆయనతెలియచేశారు.

విద్యావిధానంలో పూర్తిగా శాస్త్రీయ దృక్పథం అవసరమని, అన్నిస్థాయిలలోను విద్యాబోధన మాతృభాషలో జరగాలని, ప్రస్తుత విద్యాప్రమాణాలు చాలాహెచ్చుగా పెరగాలని కొఠారి కమిషన్ తన నివేదికలో పేర్కొన్నదని అన్నారు.

ఉత్తమమైన, సమర్థులైన ఉపాధ్యాయులు దేశానికి అవసరమని అలాంటివారిని తయారు చేసుకొనడానికి తగిన జీవన వేతనాన్ని ఇవ్వాలని రేపు అనే సమస్యను ఆలోచించవలసిన ఉన్నతస్థితిలో ఉపాధ్యాయులు తమ శిక్షణను సక్రమంగా నిర్వర్తించగలరని అయన తెలియజేశారు.

సమావేశానికి జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ ఆర్. చక్రధరరావు హాజరయ్యారు.

ప్రభుత్వోద్యోగులతోపాటు కరవుభత్యం చెల్లింపు సమస్య

బోర్డు సానుభూతితో పరిశీలించగలదని విద్యుచ్ఛక్తి పనివారికి చైర్మన్ హామీ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఫిబ్రవరి 13—

విద్యుచ్ఛక్తి పనివారికి, ప్రభుత్వోద్యోగులకు కరవుభత్యంలో గల తేడాను తొలగించాలనే పనివారి కోర్కెను ఎలక్ట్రిసిటీ బోర్డు ముందు పుంపగలనని చైర్మన్ శ్రీ సి. నరసింహం హామీ నిచ్చారు

ఫిబ్రవరి 11వ తేదీన ఇక్కడ ఉద్యోగులతో జరిపిన చర్చల సందర్భంలో శ్రీ నరసింహం ఈ హామీ ఇచ్చినట్టు బోర్డు కార్యదర్శి శ్రీ శంకర గుప్తస్వామి తెలియజేశారు.

ఈ సమస్యను బోర్డుసానుభూతి దృష్టితో చూడగలదని శ్రీ నరసింహం హామీ ఇచ్చినట్టు తెలియజేస్తున్నది.

ప్రభుత్వంతో సంప్రతించిన తర్వాత, ఫిబ్రవరి ఒకటవ తేదీ దాటకుండా, బోర్డు నిర్ణయాన్ని ప్రకటించగలనని కూడా ఆయన పనివారికి హామీ నిచ్చారు.

ఈ హామీపై సమ్మెను విరమించవలసిందిగా శ్రీ నరసింహం పనివారికి విజ్ఞప్తి చేసినట్టు శ్రీ గుప్తస్వామి వివరించారు.

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి

రాష్ట్రపతి పరామర్శ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13— సఫ్దర్‌జంగ్ రోడ్డులోని అధికార నివాస గృహంలో ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధిని రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ నేటి సాయంత్రం కలసి ఆమె ఆరోగ్యాన్ని పరామర్శించారు. రాష్ట్రపతి ఆమెకు పూలు, పండ్లు ఇచ్చారు.

నిక్సిం పహారాజీ కూడా శ్రీమతి ఇందిరా గాంధిని కలిశారు. ప్రధాని నేడు విశ్రాంతి తీసుకున్నారు. ముఖ్యమైన ప్రభుత్వ వ్యవహారాలు చూచుకొన్నారు. నేటి ఉదయం డాక్టర్లు ఆమెను పరీక్షించారు.

శ్రీ లక్ష్మీనివాస్ బిల్లా

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14—1967-68వ సంవత్సరానికి భారతీయ వాణిజ్య, పారిశ్రామిక మండలుల సమూహ్య అధ్యక్షులుగా శ్రీ లక్ష్మీ నివాస్ బిల్లా ఏకగ్రీవంగా ఎన్నికైనారు, వచ్చే ఏప్రిల్ 8 నుంచి 10వ తేదీ వరకు జరుగనున్న వార్షిక సమావేశం ముగిసిన తర్వాత శ్రీ ఆర్.సి. అమీన్ నుంచి ఆయన పదవీ స్వీకారం చేస్తారు.

ఈయన తండ్రి శ్రీ జి.డి. బిర్లా ప్రస్తుత అధ్యక్షుడుగా వున్నారు. ఆయన సర్‌డిగ్రీ, ఎం.బిబిఎస్, సర్ పురుషోత్తమదాస్ ఠాకూర్‌దాస్‌ల తర్వాత 1931 లో సమూహ్య తృతీయ అధ్యక్షులుగా వ్యవహరించారు.

ప్రజా సోషలిస్టు పార్టీ ఎం. పి. కి గాయాలు

కడప, ఫిబ్రవరి 14—ఇక్కడకు అరవైమైళ్ళ దూరంలోగల పాణ్యంవద్ద ప్రజా సోషలిస్టు పార్టీ ఎం. పి. శ్రీ బంకి బెహారీదాస్ జీపుపై రాళ్ళదాడి జరిగినట్టు ఆయనను గాయపరచారు, ఎన్నికల సమావేశంలో ప్రసంగించి నంటికి వెడుతుండగా ఈ సంఘటన జరిగింది, శ్రీ దాస్‌ను, జీపు డ్రైవర్లను ఆస్పత్రికి తీసుకొనివెళ్ళి ప్రథమ చికిత్స చేయించారు.

ఉత్తరవియత్నాంపై తిరిగి విమానదాడులు

వాషింగ్టన్, ఫిబ్రవరి 13—

ఉత్తర వియత్నాంపై తిరిగి బాంబుల దాడులు ప్రారంభమైనట్టు అమెరికా రక్షణ శాఖ నేడు ప్రకటించింది. బాంబుల దాడులు ఎప్పుడు తిరిగి ప్రారంభమైనదీ, తదితర వివరాలు ఈ ప్రకటనలో వెల్లడించలేదు.

సోవియెట్ ప్రధానికి ఆహ్వానం

వచ్చేనెల భారత దేశాన్ని సందర్శించమని

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13 — భారత దేశాన్ని సందర్శించ వలసిందిగా సోవియెట్ ప్రధాని కోసిగిన్‌ను ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి సరోక్షంగా కోరారు.

నిన్న హాస్పిటల్ వెళ్ళిన ప్రధాని కార్యదర్శి శ్రీ కె. ఎల్. టాండన్ సోవియెట్ ప్రధానికి ఈ సందర్భంగా శ్రీమతి గాంధి లేఖను పంపారని తెలుస్తున్నది. వచ్చేనెల రావలసిందిగా సోవియెట్ ప్రధానిని ఆహ్వానించారు.

స్వర్ణ పంచాయతి

Roc No. 1/67. Dated 11.2.1967.

#

గడియారం రు 6/-లు మాత్రమే

మా వెయిన్ నిస్సమ్ స్కీమ్ క్రింద, 15 జువెల్సు, అయిదు సంవత్సరాలు గ్యారంటీ గల రిస్ట్ వాచ్‌ను మీరు రు. 6/- లకే పొందవచ్చు. పోస్టేజి రు. 1.25 పై. అదనం. మా హనీమూన్ వెంటు ప్రచారానికి ఈ స్కీము ప్రారంభించబడినది. నచ్చని ఎడల సొము వాపసు చేయబడుతుంది.

London Trading Agency,
Watch Suppliers (A.), V.)
P. B. No 18. Jullundur City.

కుటుంబ నియంత్రణకు

సత్వర క్షణి

సంతానం నిరోధిని

ఆపరేషన్ భయము లేదు

పురుషులు మాత్రమే యీ ఔషధము సేవించుటకు అనుకూలముగా తయారుచేయబడి ది. యీ ఔషధం సేవించిన సంతానము కలుగుక పోవుటయేగాక, ఆరోగ్యము నుయిచ్చును ఔషధసేవ 30 రోజులు మాత్రమే. పథ్యము లేదు.

పూర్తికోర్సు సీసా వెల రు. 10-00
పోస్టేజి ప్యాకింగ్ అదనం

స్వదేశీ ఆయుర్వేద ఫార్మశీ

తెనాలి.

వర్గీకృత ప్రకటనలు

కావలెను

C. S. I. అలెగ్జాండరు బాలికా పాఠశాల ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లా

1967 సం॥ జూన్ నెల నుండి ట్రయినింగ్ అయిన గ్రాడ్యుయేట్ ప్రధానోపాధ్యాయిని కొరకు దరఖాస్తులు కోరబడుచున్నవి. గవర్నమెంటు స్కేల్సు ప్రకారము జీతము ఇవ్వబడును.

దరఖాస్తులు వెంటనే కరస్పాండెంటు గారికి పంపవలెను. ఒక కాపీని D.E.O (W. G. dist) గారికి పంపించవలెను.

డీకనసీ కోర్సా,
చేసేజర్ & కరస్పాండెంట్.

ప్రకటన

నూజివీడు పంచాయతీ

1967-68 సంవత్సరమునకు నూజివీడు పంచాయతీ చెందిన మార్కెట్లు జకాతు వధికారులు, దాబా కొట్లు మరియు బండ్ల దొడ్డు బజాయి వాటాకిజు వసూలు చేసుకొనే హక్కులు వేలములు 27-2-67 వ తేదీ బుధవారం సాయంకాలము 2-30 గంటల నుండి డిస్ట్రిక్టు ఆఫీసరుగారి వలన బహిరంగ వేలం వేయబడును వేలం పాటహక్కులు, పరగణాలు పంచాయతీ ఆఫీసులో తెలుసుకొనవచ్చును

1967-68 సంవత్సరమున రెండు నైటు యిన్ బండ్ల నీలు వేయుట నిమిత్తము 22-2-67 వ తేదీ బుధవారం సాయంత్రం 3 గంటల వరకు టెండరు ఆఫీసరుగారి చేతికు దరఖాస్తు దాఖలు చేయబడును దాఖలు చేయబడిన తరువాత దే రోజున 3-30 గంటలకు టెండరుదారుల సమక్షమున తెరువబడును.

(సం) పి. వెంకటేశ్వర్లు.
కార్యనిర్వాహక దాఖాకారి.
తి. 4—2—67.

కోర్టు నోటీసు

మదనపల్లె అడిషనల్ డి. ము. కోర్టులో

O S 428/66

వాది P A. Padmanabhaiah & Co., represented by Managing Partner P A Padmanabhaiah

ప్రతివాది- Athuluri Sree Ramulu & Co. contractors Of Sri Krishna Rice Mill represented by Managing Partner Athuluri Narayana Murthy

వాదిమండి వారు కమిషన్‌కు అమ్ముటకు గాను ప్రతివాదిమండి వారు వా నుండివారికి బియ్యం పంపుచు జరిపిన లేవాదేవీబాబతు వాదిమండి వారికి ప్రతివాది మండి వారు బాకీ యేర్పడినదా యా. 7[illegible]-20లకు వాది మండి వారు ప్రతివాదిమండి వారిపైన పై దావా దాఖలు చేసివున్నారు. ప్రతివాది మండి వారికి సమ్మను నిర్వహ్య అగుటకుగాను పై దావా 22-2-67 తేదీకి వాయిదా వేయబడి వున్నది. గనుక ప్రతివాదిమండి వారికి సదరు దావాలో ఆక్షేపణలున్నఎడల సదరు తేదీన ఉదయం 11 గంటలకు హాజరై పై కోర్టులో తెలుపుకొనవలెను. లేనిఎడల పై దావాలో Ex a e గా Proceedings జరుగబోవునని ఇందువల్ల ప్రతివాదికి తెలియ చేయడమైనది.

మదనపల్లె. డి వెంకట్రమణశెట్టి
19-1-1967 వాది వకీలు.

ఏజంటు కావలెను

